వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 243 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మార్చి 2025 | వెల : రూ 10/-



## అయోధ్యపై ఉగ్రకుట్ర

- భగ్నం చేసిన పోలీసులు

న్యూఢిల్లీ,
అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్

-మిగతా 3 లో



# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం




కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి

- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సీఎం రేవంత్ భేటీ
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

న్యూఢిల్లీ,
కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని

-మిగతా 3 లో



## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

గాంధీనగర్,
ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ

-మిగతా 3 లో




## కాంగ్రెస్ హిందూవ్యతిరేక పార్టీ

- అయోధ్య, కుంభమేళాకు హాజరు కాని నేతలు
- విమర్శలు ఎక్కుపెట్టిన బీజేపీ

న్యూఢిల్లీ,
కుంభమేళా, అయోధ్య కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరు కాకపోవడంపై బీజేపీ మరోమారు విమర్శలు గుప్పించంది. బిజెపి, కాంగ్రెస్ మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. ప్రధాని మోడీ గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్‌పై బీజేపీ మాటల దాడి చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించింది.

-మిగతా 2 లో



## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

- జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
- తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై,
లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు

-మిగతా 3 లో

## సెంటీమీటర్ తవ్వడం


# చేతకాని రేవంత్

- బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్



హైదరాబాద్
ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి,

-మిగతా 3 లో




## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులు 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు రావాలి
- 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 9.96 లక్షల మంది దరఖాస్తు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ

-: ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య

హైదరాబాద్
రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని వివరించారు. ఈనెల 25

-మిగతా 3 లో




## బీఆర్ఎస్‌తో కేంద్ర మంత్రుల లోపాయికారి ఒప్పందం

-తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్

- మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్-
బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షులు

-మిగతా 3 లో

## అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

- ఆనోరా మూవీకి అవార్డులు పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపీక

లాస్‌ఎంజిల్స్,
యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ

-మిగతా 3 లో



# ఆస్తి కోసం తల్లిని హత్య చేసిన తనయుడు



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని కనికరం ఓ కసాయి హత్య చేశాడు. ఆస్తి కోసం కన్నతల్లినే కర్కశంగా కత్తితో పొడిచి చంపాడు. వివరాల్లోకి వెళ్తే... తెల్లాపూర్ దివినో విల్లాస్‌లో నివాసముం టున్న రాధిక (52) ను ఆమె కొడుకు కార్తీక్ రెడ్డి సోమవారం ఉదయం ఆస్తి కోసం తల్లితో గొడవ పడ్డాడు. ఈక్రమంలో తల్లిపై కత్తితో దాడి చేసి ఎనిమిదిసార్లు పొడిచాడు. గమనించిన స్థానికులు రాధికను హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కార్తిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితుడు మత్తు పదార్థాలు సేవిస్తూ, మద్యానికి బానిసైనట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పోసాని కృష్ణమురళికి 10 రోజుల రిమాండ్

-నరసరావుపేట కోర్టు ఆదేశాలు



**నరసరావుపేట, ప్రజా స్వేచ్ఛ**

సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, పోసానిపై మరో కేసు నమోదైంది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# బూతు జోకులు ప్రతిభ అనుకుంటున్నారా..?

- యూట్యూబర్ అలహాబాదియాపై సుప్రీం అసహనం



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

ఇటీవల 'ఇండియాస్ గాట్ లేటెంట్ షోలో బూతు వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాది%య%కు సుప్రీం చీవాట్లు పెట్టింది. హాస్యం కోసం పబ్లిక్ షోలలో బూతు జోకులు వేయడం ప్రతిభ అనుకుంటున్నారా.? అని మందలించింది. అదే సమయంలో ఆయన తన 'ది రణ్‌వీర్ షో ను పున్హప్రారంభించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది. అయితే తన షోలో చేసే ప్రసారాలు మన సామాజిక నిబంధనలకు లోబడి ఉండాలని సూచించింది. ఏదైనా ప్రోగ్రామ్‌లో ప్రసారం చేయకూడని అంశాల గురించి, అందుకు సంబంధించిన నియమ నిబంధనల గురించి ప్రభుత్వం ప్రచారం చేయాలని సూచించింది. తన 'రణ్‌వీర్ షో' పున్హప్రారంభానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ రణ్‌వీర్ అలహాబాదియా దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పైవిధంగా స్పందించింది.

# ట్రాంప్ ప్రకటనతో ఊపు

## -క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు




**వాషింగ్టన్, ప్రజా స్వేచ్ఛ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటన క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.26 లక్షల కోట్లను చొప్పించింది. ఆయన ఆదివారం రాత్రి ఐదు క్రిప్టో కరెన్సీలను అమెరికా వ్యూహాత్మక రిజర్వులుగా ఉంచాలనుకొంటున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. ఈమేరకు ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ క్రిప్టో వ్యూహాత్మక రిజర్వులు ఏర్పాటుచేసేలా పని చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ రిజర్వుల్లో ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్(సోలాన,), ఏడీఏ (కార్డనో) కరెన్సీలను చేర్చాలన్నారు. ఆ తర్వాత గంటన్నరకు బిట్‌కాయిన్, ఎథర్‌ను కూడా చేర్చాలని పోస్టు పెట్టారు. గతంలో ట్రంప్ క్రిఎ÷-టోలపై ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్ జారీ చేసిన సమయంలో కాయిన్ల పేర్లను ప్రస్తావించలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడి ప్రకటన వెలువడిన వెంటనే ఐదు క్రిప్టో కరెన్సీల విలువ దూసుకెళ్లింది. ఇక వీటిని అమెరికా ఎలా నిల్వలు చేస్తుందనే అంశంపై మాత్రం వివరాలు వెల్లడి కావాల్సిఉంది. ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్, ఏడీఏ విలువ 62శాతం పెరగ్గా.. బిట్‌కాయిన్, ఎథర్ విలువ 10శాతానికి పైగా ఎగసింది. వాస్తవానికి బిట్‌కాయిన్ ఫిబ్రవరి నెలలో కొంత విలువ కోల్పోయింది. ఇప్పుడు మళ్లీ వేగంగా పుంజుకొంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా ట్రంప్ క్రిఎటోలను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. అప్పటికే అధ్యక్షుడిగా ఉన్న బైడెన్ మాత్రం మనీలాండరింగ్, మోసాల భయంతో వీటిని అణచివేసేందుకు యత్నించారు. ఇక ట్రంప్ విజయం తర్వాత బిట్‌కాయిన్ ధర దూసుకెళ్లింది. ఆయన అధ్యక్ష కార్యాలయంలోకి రాగానే.. క్రిఎటోలపై పని చేయడానికి ఓ ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటుచేశారు. ఈ సంస్థ అవసరమైన చట్టాలు, నిబంధనలు తయారుచేయనుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక గతంలో క్రిఎటో కంపెనీలపై జరుగుతున్న చాలావరకు దర్యాప్తులు నిలిచిపోయాయి.

# వేయిమంది ఉద్యోగులను తొలగించనున్న ఓలా ఎలక్ట్రికల్




**ముంబై, ప్రజా స్వేచ్ఛ**

ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునేందుకు సిద్ధమవుతోంది. నష్టాలను పూడ్చుకునేందుకు కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి సుమారు 1,000 మంది వరకు సిబ్బందికి లేఆఫ్ ఇవ్వాలని ప్రణాళికలు వేస్తోందని 'బ్లూమ్‌బెర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. ఐదు నెలల వ్యవధిలో ఓలా (క్షజీ) నుంచి ఇలాంటి వార్తలు రావడం ఇది రెండోసారి. గత నవంబర్‌లో 500 మంది సిబ్బందిని ఓలా ఎలక్ట్రిక్ తొలగించింది. ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్దమొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. అలాగే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా 800గా ఉన్న స్టోర్ల సంఖ్యను ఓలా ఎలక్ట్రిక్ 4 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహన విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఓలా ఎలక్ట్రిక్‌పై ఇటీవల కాలంలో ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విక్రయానంతర సేవల విషయంలో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడం, దీనిపై సెంట్రల్ కన్జూమర్ ప్రొటెక్షన్ అథారిటీ విచారణకు ఆదేశించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్టోర్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే లాభదాయకతలోకి వచ్చేందుకు కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కంపెనీ షేరు విలువ 52 వారాల కనిష్ఠానికి చేరింది. ఎన్‌ఎస్‌ఈలో షేరు విలువ 5 శాతం క్షీణించి రూ.54 వద్ద కదలాడుతోంది.

# బురద మట్టిలోనే కార్మికులు

- మరో నాలుగు రోజులు పట్టే అవకాశం?
- ఎస్‌ఎల్‌బీసీ సొరంగమార్గంలో మూడు షిఫ్టులుగా రెస్క్యూ టీములు
- ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకం
- సమస్యగా టీబీఎం మిషన్
- మరమ్మతులు పూర్తికాని కన్వేయర్ బెల్ట్
- సహాయక బృందాల అధికారులతో సమీక్ష
- ఇప్పటికీ కేంద్రం పాత్ర నామమాత్రమే!
- ఇక రోబోలతో పనులు



**మహబూబ్‌నగర్ ప్రజా స్వేచ్ఛ**

ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి పది రోజులైంది. రెస్క్యూ టీమ్‌లు మూడు షిఫ్టుల్లో దాదాపు 300 మందికిపైగా కార్మికులతో రాత్రీ పగలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నా.. ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకంగా మారింది. టన్నెల్‌లో ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు కన్వేయర్ బెల్టు పనులను వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. టీబీఎం మిషన్‌ను గ్యాస్ కట్టింగ్ ద్వారా తొలగించడం, తునకలను బయటకు పంపడం కష్టసాధ్యంగా మారింది. ప్రమాదకరంగా మారిన ఈ సొరంగంలో కార్మికులు, అధికారులు పనిచేయడం రిస్క్‌తో కూడిన పని. దీంతో ఇక నుంచి రోబోలను ఉపయోగించి మట్టిని తొలగించేందుకు ప్రయత్నాలు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనులు జరిగితే కార్మికులను బయటకు తీసే అవకాశముంది. అయితే సొరంగం పనుల్లో కేంద్ర ప్రభుత్వ పాత్ర నామమాత్రంగానే కనిపిస్తోంది. తెలంగాణ నుంచి ఇద్దరు మంత్రులు కేంద్రంలో ఉండి విమర్శలు చేయడం తప్ప ప్రమాదం పట్ల ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారుల తో సోమవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టీఎస్‌ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్‌ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్‌ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో టన్నెల్ ఇన్‌లెట్ ఆఫీస్ వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు వేగం చేసి ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు.

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్

(మొదటి తరువాయి)

నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ



ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ


(మొదటి తరువాయి)

నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఏ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి తరువాయి)

వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని అన్నారు. విద్యార్థులు ఉదయం 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం తొమ్మిది తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యమైనా అంటే 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,88,448 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,08,523 మంది కలిపి మొత్తం 9,96,971 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని




వివరించారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 400, ప్రభుత్వరంగ కాలేజీల్లో 242, ప్రయివేటు కాలేజీల్లో 861, స్కూళ్లు, ఇతర కాలేజీల్లో 29 ఉన్నాయని అన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం 1,532 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 1,532 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 124 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని వివరించారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులను నియమించామని చెప్పారు.

# అయోధ్యపై ఉగ్రకుట్ర

(మొదటి తరువాయి)

ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజరాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷-గ్గ÷ట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మా?న్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టా÷-గ్గ÷ట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తు?న్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. అబ్దుల్ రెహ్మాన్ అరెస్ట్ ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

(మొదటి తరువాయి)

అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# కాంగ్రెస్ హిందూవ్యతిరేక పార్టీ

(మొదటి తరువాయి)

2024లో అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి వారు హాజరకాలేదు. 2025లో మహా కుంభమేళాకు కాంగ్రెస్ నాయకులు హాజరుకాలేదని.. వాళ్లంతా హిందూ వ్యతిరేకులని బీజేపీ ధ్వజమెత్తింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఫొటోలు పెట్టి విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ కుటుంబం మొత్తం హిందూ మతాన్ని వ్యతిరేకిస్తుంది. వారు బాబర్ నిర్మించిన మసీదుకు మూడుసార్లు వెళ్లారు కానీ రాముడి ఆలయంలో శ్రీరాముని దర్శనం కోసం వెళ్లలేదు. రాహుల్ గాంధీ తరచుగా రాయ్‌బరేలికి వెళ్తారు. కానీ ఆయన ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా జరిగే ప్రదేశానికి వెళ్లలేకపోయారు. ఇది కేవలం 2 గంటల రెండు నిమిషాల 120 కి.మీ. దూరంలో ఉంది' అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు ఇక హిందీ పోస్టులో బీజేపీ మరో విమర్శ చేసింది. 'శతాబ్దాల పోరాటం మరియు నిరీక్షణ తర్వాత అయోధ్యలో ఒక గొప్ప రామాలయం నిర్మించబడింది. మోడీ చేతుల మీదుగా జనవరి 22, 2024న రామ్‌లాలా ప్రాణ ప్రతిష్ట జరిగింది. కానీ ఆలయ నిర్మాణాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆహ్వానం అందుకున్న తర్వాత కూడా వేడుకకు హాజరు కాలేదు. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును సంతృప్తి పరచుకోవడానికి హిందువుల మనోభావాలను ఎప్పుడూ దెబ్బతీస్తుంది' అని బీజేపీ పేర్కొంది. బీజేపీ విమర్శలను మల్లిఖార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే ఖండించారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్‌తో కేంద్ర మంత్రుల లోపాయికారి ఒప్పందం

(మొదటి తరువాయి)

మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఏనాడైనా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి నిధులు తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. కేంద్ర వైఖరి కారణంగానే మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం సహకరించడం లేదని విమర్శించారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ గురించి కూడా రాజకీయాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. ఆదిలాబాద్, భద్రాచలం, నిజామాబాద్ ఎయిర్ పోర్టులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని బీజేపీ కేంద్ర మంత్రులే చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అన్ని విధాల సహకరిస్తున్నా వారే రాజకీయాలు చేస్తున్నారన్నారు.

# సంపాదకీయం

## దక్షిణాది మెడపై సీట్ల కోత కత్తి

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వాల పుణ్యమే. దేశ భవిష్యత్తుకూ రాజకీయ గమనానికి సంబంధించిన కీలకాంశాలపై కూడా పారదర్శకంగా సమగ్రంగా చర్చ లేకుండా ఏకపక్ష నిర్ణయాలు రుద్దడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ప్రతి అడుగులోనూ స్వప్రయోజనాల కోసం ప్రజాస్వామిక పద్ధతులకు తిలోదకాలిచ్చి అంతా గుప్పిట్లోకి తీసుకోవడం సర్కారు విధానంగా వుంది. రాష్ట్రాల హక్కులపై దాడి చేయడం, అంతకంతకూ అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి దారితీయడం దీని లక్షణంగా వుంది. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరుగుతున్నట్టు నమ్మించడానికి చాలా ప్రయత్నాలు జరుగుతుంటాయి. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఈ వలయంలో చిక్కి సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ ఈ ముఖ్యమంత్రులు విమర్శ చేస్తున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 5న దీనిపై ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. దానిపై హెూం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ హామీని విశ్వసించడానికి నిరాకరిస్తూ అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని గట్టిగా కోరారు. ఇది దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రగా ఆరోపించారు కూడా. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానిం చారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో సహా తను అనుకున్నవే చేసుకుపోయే మోడీ–షా ద్వయం తీరు తెలిసిందే గనక ప్రతిపక్షాలు తేలిగ్గా ఊరుకోవడానికి సిద్ధంగా లేవు.

**జనాభా సమస్య నేపథ్యం**

సార్వత్రిక వయోజన ఓటింగు ప్రాతిపదికన నడిచే ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగానికి పునాదిగా వుంది. అందుకు అనుగుణంగానే రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు తీయడం, మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయడం జరగాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాలలోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఇతర ప్రభావాలున్నా 1976 వరకూ అలా జరిగింది. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రాలలో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. కనుకనే సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. ఈలోగా రాష్ట్రాల వారీగా అందులోనూ ఉత్తర దక్షిణ భారతీయ జనాభాలో హెచ్చుతగ్గుల తేడాలు సమస్యకు దారితీశాయి. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ముందంజ వేశాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. ఇతర మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. 2011-2021 మధ్య వీటి మధ్య జనాభా తేడాలలో సమత్వం రాలేదని మాజీ ఎన్నికల ప్రధానాధికారి ఓ.పి.రావత్ ఒక సందర్భంలో చెప్పారు. ఫలితంగా హిందీ రాష్ట్రాలు మరింత ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది.

**రెండు విధాల అన్యాయం**

అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ ప్రక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది. ఎ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి. దేశ వ్యాపితంగా చూస్తే అది

# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు !

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష



పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమార్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా

చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల పక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయట్పడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నకుంటారు.

# అసలు..బిచ్చగాళ్లెవరు?

ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు ఉచితంగా తాయిలాలు ఎరచూపుతుండంపై ఓవైపు చర్చ జరుగుతుండగా, ప్రజల్లో అడుక్కునే అలవాటు పెరుగుతోందని మధ్యప్రదేశ్ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రజలంటే ఎంత చులకనభావమో ఆయన మాటల్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. నయా ఉదారవాద విధానాలు అంతిమదశకు చేరుకుంటున్న నేపథ్యంలో ఏలినవారి లీలావిన్యాసాలివి. తమ యజమానులైన కార్పొరేట్, బహుళజాతి సంస్థల ప్రయోజనాలకోసం, అసాంఖ్యాకులైన పెదల నోటికాడి కూడూ లాగేసుకునే కుతంత్రాలివి. ”ప్రభుత్వాన్ని అడుక్కోవడం ప్రజలకు అలవాటుగా మారింది. స్టేజీమీద మెడలో దండేసి, చేతిలో అర్జీ పెట్టడం పరిపాటిగా మారిపోయింది. ఇది మంచి అలవాటు కాదు. అడగడానికి బదులు.. ఇవ్వడం నేర్చుకోండి. అప్పుడు జీవితం ఆనందంగా ఉండడంతో పాటు మంచి సమాజం సొసైటీ నిర్మితమవుతుంది” అని హితోక్తులు పలికారు. ”ఉచితాలపై ఎక్కువగా ఆధార పడకూడదని, అలా చేస్తే సమాజం బలహీనపడుతుంది” అని మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇది సంక్షేమరాజ్యమన్న మౌలిక సూత్రాన్నే మరిచి, అదే దేశాభివృద్ధికి ఆటంకమనడంలోని ఉద్దేశమేమిటి? నిజంగా పేదలకిచ్చే ఈ అరకొరా సంక్షేమమే ఆర్థికవ్యవస్థకు భారంగా మారిందా? మరి రాయితీలు, ప్రోత్సాహకాల పేరుతో పెద్దలకిచ్చే కానుకల మాటేమిటి?

ఇప్పటికే పేదలకందుతున్న అరకొర సంక్షేమ పథకాలకు భారీగా కోతలు పడుతున్నాయి. ఇప్పుడు



ఉచితానుచితాల గురించి చర్చలేపి ఏకంగా వాటిని రద్దుకే సిద్ధమయ్యారు వీరు. అయినా ఈ ప్రభుత్వాలు పెద్దలకిచ్చే ఉచితాలతో పోలిస్తే పేదలకిచ్చే ఉచితాలు ఏపాటివి? ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మాని, అజీర్తితో ఉన్న వారికి కుక్కి కుక్కి తినిపించడాన్ని ఏమనాలి? ఇలాంటి విధానాల ఫలితమే కదా అసంఖ్యాకుల అర్థాకలి జీవితాలు? వ్యవసాయ సంక్షోభం నానాటికి తీవ్రమై కోట్లాది మంది ఆ రంగాన్ని వదిలేస్తున్నారు. యువతకు కొత్త ఉద్యోగాలు లేవు. ఉన్న అరకొర ఉపాధిలో భద్రత లేదు. ఈ పరిస్థితుల్లో, ఇప్పటికే అడ్డూ అదుపూ లేకుండా పెరిగిన ధరలతో జనం అల్లాడుతుంటే%%. నిత్యావసరాలకు తోడు, శ్మశానంలో కర్మకాండలపై కూడా జీఎస్‌టీ విధించి పేదల ఉసురు తీస్తున్న ఘనత ఈ పెద్దలదే కదా. ఏలినవారు మోపుతున్న ఈ భారాల ముందు వీరిచ్చే ఉచితాలు ఏపాటివి?

”ఈ బిచ్చగాళ్ల సైన్యం సమాజాన్ని బలోపేతం చేయడం లేదు.. బలహీన పరుస్తున్నది. ఉచితాలకు ఆకర్షితులవడం.. అమరులకు ఇచ్చే గౌరవం కాదు. వాళ్ల సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవడమే వాళ్లకు ఇచ్చే నిజమైన గౌరవం. అమరులు ఎవరైనా అడుక్కున్నట్టు చరిత్రలో ఉందా?” అని ప్రశ్నించారు. ఆయన చెప్పిన అమరులెవరూ ప్రజలను బిచ్చగాళ్లుగా చూడలేదు.”నర్మదా పరిక్రమ యాత్రికుడిగా నేను దానం అడిగాను. కానీ నాకోసం ఎప్పుడూ ఏదీ ఎవరినీ అడగలేదు. నాకు ఏదైనా ఇచ్చానని ఎవరూ చెప్పలేరు” అంటూ తన సచ్ఛీలత నిరూ పించుకునే ప్రయత్నం చేశారు. సంక్షేమపథకాలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలన్న యావే తప్ప, ఈ ఉచితాల వల్ల ఆర్థిక వ్యవస్థ నాశనమవుతుందన్న ధ్యాసే ప్రతిపక్షాలకు లేదని సాక్షాత్తు ప్రధానమంత్రే శెలవిచ్చారు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయడమేనని వాపోయారు. (ఆచెల్లింపుదారులు ప్రజలేనన్న సంగతి మరిచిపోయారు) ఇవన్నీ పలుకుతున్నది ప్రధానీ, పాలకపార్టీ నేతలే అయినా పలికిస్తున్నది మాత్రం కార్పొరేట్లేనన్నది విజ్ఞుల మాట! ఇవాళ పాలకులే ప్రజలను బిచ్చగాళ్లుగా, తాము దానగుణ సంపన్నులుగా భావిస్తున్నారు. అందుకే సంక్షేమ కార్యక్రమాల్ని తమ ఔదార్యంగా ప్రకటించుకుంటున్నారు. ఇది ఉదారత కాదు, ప్రభుత్వ బాధ్యత. ప్రజలు కట్టే పన్నులతో ప్రజల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం పాలకుల కర్తవ్యం. అధికారంలో ఉన్నవారు తమ జేబులోంచి ఖర్చు పెట్టడం లేదు. జనం డబ్బునే వెచ్చిస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు పెంచడం, కళాశాలలు, ఆస్పత్రులు స్థాపించడం, పెన్షన్లు మంజూరు చేయడం, రేషన్ సరుకులు సరఫరా చేయడం తమ దానగుణశీలానికి, ఉదారబుద్ధికి సంకేతంగా చెప్పుకుంటున్నారు.

# రూల్స్ మారాయి..






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ.......

**-ఈ సర్టిఫికేట్ లేకుంటే.. వీరికి నో పాస్ పోర్ట్..**

దేశంలో పాస్‌పోర్ట్‌కు సంబంధించి కొత్త నియమం అమల్లోకి వచ్చింది. అక్టోబర్ 1, 2023 తర్వాత జన్మించిన వారందరూ ఇకపై పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు తప్పనిసరిగా జనన ధృవీకరణ పత్రాన్ని అందించాల్సి ఉంటుంది. కొత్త నిబంధనల ప్రకారం, అక్టోబర్ 1, 2023న లేదా ఆ తర్వాత జన్మించిన దరఖాస్తుదారులకు జనన ధృవీకరణ పత్రం మాత్రమే పుట్టిన తేదీ రుజువుగా పరిగణించబడుతుంది. అదే సమయంలో, పాత దరఖాస్తుదారులు ఇతర పత్రాల ఎంపికను ఎంచుకోవచ్చు. కొత్త నిబంధనల ప్రకారం..

**-చెల్లుబాటయ్యే బర్త్ సర్టిఫికేట్లు ఇవే..**

అక్టోబర్ 1, 2023న లేదా ఆ తర్వాత జన్మించిన వారు సవరించిన జనన మరణాల నమోదు చట్టం, 2023 కిందకు వస్తారు. కొత్త పాస్ పోర్ట్ నిబంధనల ప్రకారం, ఇకపై వీరు ఇకపై పాస్‌పోర్ట్ దరఖాస్తుతో జనన ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతచేయాలి. ఈ తేదీ తర్వాత జన్మించిన దరఖాస్తుదారులు జనన మరణాల రిజిస్ట్రార్, మున్సిపల్ కార్పొరేషన్లు లేదా జనన మరణాల రిజిస్ట్రేషన్ చట్టం, 1969 కింద నియమించబడిన ఏదైనా అధికారం వంటి అధీకృత సంస్థలు జారీ చేసిన జనన ధృవీకరణ పత్రాన్ని అందించాలి. వీరికి జనన రుజువుగా మరే ఇతర పత్రాలు అంగీకరించబడవు. పెద్ద వయసులో జన్మించిన వారికి ప్రత్యామ్నాయ పత్రాలు అందుబాటులో ఉంటాయి.

**-జనన ధృవీకరణ పత్రం లేనివారు..**

ఒకవేళ మీరు అక్టోబర్ 1, 2023 ముందు జన్మించినట్లయితే.. మీకు ఇప్పటికీ ఇతర పత్రాలను సమర్పించే అవకాశం ఉంది. పాస్‌పోర్ట్ (సవరణ) 2025 ప్రకారం, బదిలీ సర్టిఫికేట్, స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్, మెట్రిక్యులేషన్ సర్టిఫికేట్, పాన్ కార్డ్, ప్రభుత్వ ఉద్యోగులకు సర్వీస్ రికార్డ్ లేదా పెన్షన్ ఆర్డర్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు ఐడి కార్డ్, ఎల్‌ఐసీ లేదా ప్రభుత్వ సంస్థలు జారీ చేసిన పాలసీ బాండ్లు ప్రత్యామ్నాయ పత్రాల జాబితాలో చేర్చారు.

**-సవరణకు కారణాలు..**

జనన తేదీకి సంబంధించిన పాస్‌పోర్ట్ నియమాలు చాలా కాలంగా మారలేదు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి జనన ధృవీకరణ పత్రాలు లేవు. అయితే, అధికారులు ఇప్పుడు జనన, మరణాల నమోదు చట్టం, 1969ని అమలు చేయడానికి దృఢమైన చర్యలు చేపట్టేందుకు ఈ నియమం తీసుకొచ్చారు. దేశంలో జనన ధృవీకరణ పత్రాన్ని ఒక ముఖ్యమైన పత్రంగా మార్చే దిశగా ఒక పెద్ద అడుగు వేసింది ప్రభుత్వం. ప్రజలకు ఎక్కువ పత్రాలు చూపించాల్సిన పని లేకుండా ఒకే ఒక్క రుజువుతో సులభంగా, వేగంగా పాస్ పోర్టు పొందేలా చేయడమే ఈ నిర్ణయం వెనకగల ప్రధాన ఉద్దేశం. గతంలో జనవరి 26, 1989న, జనన ధృవీకరణ పత్రం తప్పనిసరి చేసినప్పటికీ.. ఎక్కువమందికి లేని కారణంగా నిబంధనలు మార్చారు.

**-అమల్లోకి వచ్చేది అప్పుడే..**

పాస్ పోర్ట్ జారీ ప్రక్రియను ఆధునీకరించడం, సరళీకృతం చేయడం, డాక్యుమెంటేషన్‌లో ఎక్కువ స్థిరత్వం, భద్రతను నిర్ధారించడమే లక్ష్యంగా కొత్త నియమాలు ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. అయితే, అధికారిక గెజిట్‌లో ప్రచురించిన తర్వాత మాత్రమే నిబంధనలు అమల్లోకి వస్తాయి.

**-పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల సంఖ్య 600కు..**

పోస్టాఫీసుల ద్వారా నిర్వహించబడుతున్న పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల సంఖ్యను విస్తరించాలని కూడా ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ప్రస్తుతం, 442 'పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు' పనిచేస్తున్నాయి. రాబోయే ఐదు సంవత్సరాలలో ఈ సంఖ్యను 600కి పెంచుతారు. పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల ద్వారా పాస్‌పోర్ట్ సేవలను నిరంతరం అందుబాటులో ఉంచడం కోసం విదేశాంగ మంత్రిత్వ శాఖ, తపాలా శాఖతో ఐదు సంవత్సరాల పాటు అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించింది..

# రంగంలోకి మీనాక్షి నటరాజన్





తెలంగాణ
న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి


హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు.ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే..

## వనపర్తి కీర్తి కిరీటంలోమాజీ ఎమ్మెల్యేలు

ఎం ఎల్ ఏ లుమేఘా రెడ్డి హాయంలో బి సి" నాయకులకు దక్కిన అరుదైన గౌరవం




ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా

వనపర్తి చరిత్రలో (02/03/25 ఆదివారం) ఈరోజు ఓ మరపురాని రోజుగా మిగిలిపోయింది.రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా వనపర్తి తూడి మేఘారెడ్డి తీసుకునే నిర్ణయాల పట్ల నియోజకవర్గ ప్రజలు విజ్ఞులు మేధావులు హర్షంవ్యక్తం చేస్తున్నారు మాజీ శాసనసభ్యులైన "స్వర్గీయ జయరాంయాదవ్ " పేరుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ "డాక్టర్ బాలకిష్టయ్య" పేరుతో హాస్పిటల్ చేపట్టడం బిసి లపై ఎమ్మెల్యేకు ఉన్న నిబద్ధతను చాటింది స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నోట మహనీయుల పేర్లను ప్రకటించడం ఎంతో విశిష్టతను సంతరించుకుంది. గత పాలకుల హాయంలో వాళ్ల పేరుతో నిర్మాణాలు కట్టుకున్నారే తప్ప ఇలాంటి గొప్ప నాయకుల గురించి ఆలోచించలేదని మేధావి వర్గం ప్రశంసించింది

## వనపర్తి లో మీటింగ్ సందర్భంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసిన దేవరపోగు వెంకటేష్



ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా

తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంగా మన ప్రియతమ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి1000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు వనపర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్

## గండీడ్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



గండీడ్ ప్రజా స్వేచ్ఛ

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బాలురు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఎంతో సంతోషంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.హెచ్ ఎమ్ గా కుమారి కె వైష్ణవి, ఎంఈఓ గా జి ఐశ్వర్య, డిప్యూటీ ఈవోగా ఎస్ వెంకటేష్, డీఈఓ గా తబస్సుమ్, అడిషనల్ కలెక్టర్ గా త్రిష, కలెక్టర్ గా కావ్య శ్రీ, ఎడ్యుకేషనల్ మినిస్టర్ గా జి సంగీత, వ్యవహరించారు అనంతరం ఉత్తమంగా బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వివరించేవారికి ప్రధానోపాధ్యాయులు ఆర్ జనార్ధన్ గారి చేతి మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి జనార్ధన్ పి మోహన్ రెడ్డి జి శ్రీనివాస్ శాంతయ్య కృష్ణారెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

పాపన్నపేట, ప్రజా స్వేచ్ఛ



పాపన్నపేట మండలం పరిధి లోని చిత్రియాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.గంగమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్,సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,శెట్టి శ్రీకాంత్,కుమ్మరి విట్టల్, గౌస్ పాషా,రఘు,కైరొద్దీన్, భుపాల్,లక్ష్మీనారాయణ,నర్సింలు,శేఖయ్య,తదితరులు ఉన్నారు.

## సిద్ధార్థ స్కూల్లో పదవ తరగతి

# విద్యార్థుల వీడ్కోలు సమావేశం




**వరంగల్ జిల్లా: ప్రజా స్వేచ్ఛ**
మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. సమాజంలో విద్యార్థులు ఆదర్శంగా ఉండాలన్నారు. బాల్యం నుండే మంచి అలవాట్ల ను అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి. మేడి రమేష్ గౌడ్, దామెర గణేష్, వల్ల వేణు, గూగులోతు బద్రు, వైనాల రాజు, కళ్యాణ్, ఆరే రాజు, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగుర్ల ను శాలువాతో సత్కరించిన అరుణ ఫర్టిలైజర్ గందె వెంకన్న..



**హనుమకొండ జిల్లా ప్రజా స్వేచ్ఛ**
వరంగల్ – హనుమకొండ జిల్లాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడి గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్లు కు శాలువాతో సత్కరించి, శుభాకాం క్షలు తెలిపిన అరుణ ఫర్టీలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు. గత 35 సం”రా లుగా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ రంగంలో వరంగల్, హనుమ కొండ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేష న్ కి ఎనలేని సేవలు అందిస్తూ.. ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తూ ఎరువుల, పురుగు మందులు విత్తనంపై దుకాణాల యజమానుల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అను నిత్యం కృషి చేస్తూ..వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం.**



**ఖమ్మం ప్రజా స్వేచ్ఛ**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డు మీద కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలైన ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలాన్ని, 25వేల పెన్షన్ సౌకర్యం, గృహ నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయల నగదులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసి పోస్ట్ బాక్స్ లో వేయటం జరిగింది. 33 జిల్లాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు అందరూ తమ జిల్లాలలో ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా పోస్ట్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి మేనిఫెస్టోలో గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకి ఆయన తెలిపిన హామీలను ఆరు గ్యారెంటీ ల స్కీముల్లో పొందుపరచడం జరిగింది. కాబట్టి ఆ ఆమెలను అమలు చేయాలని కోరుతూ పోస్ట్ కార్డులు ఉద్యమం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నరసయ్య, ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం, పెళ్లూరి విజయ్ కుమార్, రవిచంద్ర చౌహన్, షేక్ నాగుల్ మీరా షేక్ అబ్బా ఆలీ, బోరాన్ ఆసిఫ్ శ్రీనివాస్ నాయక్, బాలిని భాస్కర్ రెడ్డి, దేవి రెడ్డి విజయ్, బట్టు రాజేందర్ నాయక్, బెల్లంకొండ నాగేశ్వరరావు, రాము గౌడ్, వల్లపు సోమరాజు, యాకూబ్ గాలి రాము గౌడ్, అంకాలు శ్రీనివాస్ విజయ్ గద్ద వెంకటరామయ్య, రెడ్డి బోయిన వరలక్ష్మి, కొరవి ధనలక్ష్మి, కామణి అనంతలక్ష్మి, స్వరూపా ధనలక్ష్మి జయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ఎండుతున్న పంటలు

**-మాజీ మంత్రి కొప్పుల**



**ప్రజా స్వేచ్ఛ వెల్గటూర్ (జగిత్యాల)**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో ధర్మపురి నియోజకవర్గంలో వరి పంటలు ఎండుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతోష సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయించడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఇ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట ధర్మారం, వెల్గటూర్ ఎండపెల్లి మండలాల భారాస నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**మండలాల్లో ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష**



**హనుమకొండ ప్రజా స్వేచ్ఛ**
హనుమకొండ: ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలకు జీవితాన్ని త్యాగం చేసిన రవన్న

**-మార్చి 9న రవన్న వర్ధంతి సభ-మాస్ లైన్ నేత ఆవుల ఆశోక్**



**కారేపల్లి ప్రజా స్వేచ్ఛ**
ఉద్యమాలకు జీవితాన్ని రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) త్యాగం చేశారని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ అన్నారు. సోమవారం కారేపల్లిలో జరిగిన మాస్‌లైన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యూడెమోక్రసీ రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. అతివాద, అవకాశవాద పంథా కు వ్యతిరేకంగా జరిగిన అంతర్గత పోరాటంలో విప్లవో ద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు దఅఢంగా నిలబడ్డారని కొనియాడారు. మార్చి 9న ఖమ్మంలో జరుగు రవన్న 9వ వర్ధంతిని జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా వర్ధంతి సభ వాల్ పోస్టర్లను అవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాస్ లైన్ ఖమ్మం డివిజన కార్యదర్శి ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, నాయకులు గుగులోత్ తేజ నాయక్, ఎన్వీ రాకేష్, ధారావత్ సక్రు, పుల్లకాని సత్తిరెడ్డ, బాలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

**-షాద్ నగర్ బీజేపీ యువ నాయకులు ప్రశాంత్**



**ప్రజా స్వేచ్ఛ ,రంగారెడ్డి జిల్లా**
కరీంనగర్‌లో బీజేపీ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం లభించింది. దేశం మరియు రాష్ట్ర రాజకీయాలపై ఆయన అందించిన విలువైన మార్గదర్శకానికి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. బండి సంజయ్ మద్దతు మాకు ప్రేరణగా నిలిచింది మరియు భవిష్యత్తులో మరింత దృఢంగా ముందుకు సాగేందుకు, ప్రోత్సాహాన్నిస్తుంది. ఆయన సూచనలు, పార్టీ బలోపేతంపై సూచించిన దిశానిర్దేశం మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఈ సందర్భంగా, పార్టీ బలోపేతం, బీజేపీ ఆవేశాలు, మరియు రాబోయే రాజకీయ దిశపై ఆయనతో మేము సుదీర్ఘంగా చర్చించాము. యువతలో జాతీయ భావజాలాన్ని పెంపొందించేందుకు చేస్తున్న ఆయన కృషికి మేము మద్దతు ప్రకటిస్తున్నాము.

# బిజినెస్

## 1,000 మందిపై వేటుకు సిద్ధమైన ఓలా ఎలక్ట్రిక్.. ఐదు నెలల్లోనే రెండో రౌండ్ లేఆఫ్స్





ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 1,000 మంది ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని యోచిస్తోంది. నష్టనివారణ చర్యల్లో భాగంగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది.సంస్థ ఖర్చులను తగ్గించి, నిర్వాహక సామర్థ్యం పెంచేందుకు ఓలా ప్రయత్నిస్తున్నట్లు మీడియా కథనాలు నివేదిస్తున్నాయి. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. తొలగింపు వార్తల తర్వాత ఓలా ఎలక్ట్రిక్ షేర్లు కూడా 5 శాతం పడిపోయినట్లు తెలుస్తోంది. దాదాపు ఐదు నెలల్లోనే ఓలా ఎలక్ట్రిక్‌లో ఇది రెండో రౌండ్ తొలగింపులు. గతేడాది నవంబర్‌లో ఓలా ఎలక్ట్రిక్ దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా వెయ్యి మందిపై వేటు వేసేందుకు సంస్థ సిద్ధమైంది. కాగా, ఇటీవలే కొన్ని రోజులుగా ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో సతమతమవుతోన్న విషయం తెలిసిందే. సంస్థ కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులు ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ విషయంపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. అంతేకాదు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం కూడా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మార్కెట్లకు ట్రంప్ కష్టాలే!




దేశీయ స్టాక్ మార్కెట్లను వరుస నష్టాలు వీడటం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు.. మదుపరులను అమ్మకాల ఒత్తిడిలోకి నెడుతున్నాయి. దీంతో సూచీలు భారీ పతనాలను చవిచూస్తున్నాయి. గత వారం కూడా ఇదే జరిగింది. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 2,112.96 పాయింట్లు లేదా 2.80 శాతం పతనమై 73,198.10 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 671.20 పాయింట్లు లేదా 2.94 శాతం క్షీణించి 22,124.70 దగ్గర స్థిరపడింది. నిజానికి ఫిబ్రవరి మొదలు భారతీయ ఈక్విటీలకు ఏమాత్రం కలిసిరావడం లేదు. కేంద్ర బడ్జెట్, ఆర్బీఐ ద్రవ్యసమీక్షలూ మెప్పించలేకపోయాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ సుంకాల ప్రకటనలు.. ఇన్వెస్టర్లను పెట్టుబడులకు మరింతగా దూరం చేస్తున్నాయి. ఈ వారం కూడా ఇదే తంతు కొనసాగవచ్చని మెజారిటీ నిపుణుల అంచనా. ఇక ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను విడుదలైన జీడీపీ గణాంకాలు నిరాశాజనకంగానే ఉన్నాయి. వీటి ప్రభావం కూడా ఈ వారం మార్కెట్ ట్రేడింగ్‌పై ఉండనున్నది. అటు ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే ఆల్‌టైమ్ కనిష్ఠాల వద్ద కదలాడుతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీయవచ్చు. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 21,900 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 21,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 22,400-22,600 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

## రోజుకు కేవలం రూ.5 ఖర్చుతో 90 రోజుల వ్యాలిడిటీ




బీఎస్ఎన్ఎల్ ఇతర టెలికాం కంపెనీలకు గట్టి పోటీనిస్తోంది. రోజురోజుకు వినియోగదారులను పెంచుకుంటోంది. ప్రైవేట్ కంపెనీలు రీఛార్జ్ ధరలు పెంచిన తర్వాత లక్షలాది మంది బీఎస్ఎన్ఎల్ వైపు వెళ్తున్నారు. యూజర్ల కోసం బీఎస్ఎన్ఎల్ చౌకైన రీఛార్జ్ ప్లాన్స్‌ను ప్రవేశపెడుతోంది. ఇప్పుడు రోజుకు కేవలం రూ. 5 ధరకే 90 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. ఈ ప్లాన్‌తో వినియోగదారులు అపరిమిత కాలింగ్, డేటా, ఉచిత SMS వంటి ప్రయోజనాలను పొందవచ్చు. ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్ ధర రూ.439 ప్రీపెయిడ్ ప్లాన్, దీనిని కంపెనీ ఇటీవల ప్రారంభించింది. కంపెనీ తన హ్యాండిల్‌లో ఈ సమాచారాన్ని అందించింది. ఇది దేశంలో ఎక్కడైనా ఉచిత రోమింగ్‌తో పాటు అపరిమిత వాయిస్ కాల్‌లను అందిస్తుంది. కంపెనీ తన వినియోగదారులకు తక్కువ ధరలకు దీర్ఘకాలిక చెల్లుబాటుతో సరసమైన ప్లాన్‌లను నిరంతరం అందిస్తోంది. అంతేకాకుండా BSNL కొత్త 4G మొబైల్ టవర్లను ఏర్పాటు చేయడం ద్వారా తన నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. ఇప్పటివరకు 65,000 టవర్లను సైతం ఏర్పాటు చేసింది. మరిన్ని టవర్లను ఏర్పాటు పనిని వేగవంతం చేసింది. 90 రోజుల ప్లాన్ రూ.439 ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులు మొత్తం 300 SMS లను పొందుతున్నారు.

# కేకేఆర్ కెప్టెన్‌గా రహానే..

**-వైస్ కెప్టెన్‌గా వెంకటేశ్ అయ్యర్**

**-అధికారిక సోషల్ మీడియాలో కేకేఆర్ వెల్లడి**




ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) తమ కెప్టెన్‌గా వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానేను నియమించింది. గత సీజన్‌లో కేకేఆర్‌ను నడిపించిన శ్రేయస్ అయ్యర్.. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలానికి ముందు జట్టును వీడటంతో కొత్త కెప్టెన్‌ను ప్రకటించాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే సీనియర్ ప్లేయర్ అయిన రహానేకు జట్టు పగ్గాలను అప్పగించిన కేకేఆర్.. వెంకటేశ్ అయ్యర్‌కు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ఈ విషయాన్ని కేకేఆర్ సోమవారం తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో వెల్లడించింది. వెంకటేశ్ అయ్యర్‌ను భవిష్యత్తు సారథిగా నియమించాలనే ఉద్దేశంతోనే వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది. కేకేఆర్ కెప్టెన్‌గా రింకూ సింగ్‌ను నియమిస్తారని ప్రచారం జరిగినా.. మేనేజ్‌మెంట్ అనుభవానికే ప్రాధాన్యత ఇచ్చింది. టీమిండియాకు దూరమైనా.. దేశవాళీ క్రికెట్‌లో ముంబై సారథిగా రహానే సత్తా చాటుతున్నాడు. గతేడాది రంజీ ట్రోఫీతో పాటు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలను రహానే సారథ్యంలోనే ముంబై గెలిచింది. కేకేఆర్ తాజా ప్రకటనతో ఢిల్లీ క్యాపిటల్స్ మినహా అన్ని జట్ల సారథులు ఎవరో తేలిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్ లేదా అక్షర్ పటేల్‌లో ఒకరిని కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో బరిలోకి దిగే కొత్త జెర్సీని కూడా కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆవిష్కరించింది. మూడు టైటిళ్లు గెలిచామనే విషయం తెలియజేసేలా జెర్సీపై మూడు స్టార్లకు చోటు కల్పించింది. జెర్సీ ఆవిష్కరణకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. 'కేకేఆర్ మూడు టైటిళ్లు గెలిచిందనే విషయాన్ని తెలియజేసేలా జెర్సీపై మూడు స్టార్లు కేటాయించాం. మే 27, 2012, జూన్ 1, 2014, మే 26, 2024న మేం టైటిళ్లు సాధించాం. మిథున రాశి రోజునే ఈ ఫలితాలు వచ్చాయి. గతేడాది గెలిచిన టైటిల్ మమ్మల్ని మళ్లీ అగ్రస్థానానికి చేర్చింది. ఈసారి కూడా అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తాం. మూడు టైటిళ్లకు కర్బో, లోర్బో, జీత్బో అని పేరు పెట్టాం. బెంగాలీ పదాలైన వీటికి ప్రదర్శన, పోరాటం, విజయం అని అర్థం. ఛాంపియన్ వారసత్వాన్ని కొనసాగించేందుకు స్ఫూర్తిగా ఈ పదాలు నిలుస్తాయి.'అని కేకేఆర్ అధికారి బిందా దే తెలిపారు.

# రోహిత్ శర్మ పరమ చెత్త కెప్టెన్

**కాంగ్రెస్ మహిళ నేత షామా సంచలన వ్యాఖ్యలు**



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై కాంగ్రెస్ మహిళా నేత డాక్టర్ షామా మొహమ్మద్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. రోహిత్ శర్మ ఫ్యాట్ గా ఉంటాడని, బరువు తగ్గాలని ఆమె అన్నారు. రోహిత్ ఏదో లక్కీగా కెప్టెన్ అయ్యాడంటూ ఆమె చేసిన కామెంట్స్ రాజకీయ దుమారాన్ని రేపాయి. సచిన్, కోహ్లీ, ధోనీలతో పోలిస్తే రోహిత్ జస్ట్ యావరేజ్ ఆటగాడని షామా మొహమ్మద్ అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు అత్యంత ఆకట్టుకోలేని కెప్టెన్ అతనేనని ఆమె చెప్పుకోచ్చారు.
ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 17 బంతుల్లో 15 పరుగులు చేసి ఔటైన తర్వాత కాంగ్రెస్ నాయకురాలు ఈ కామెంట్స్ చేశారు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ షామా తన పోస్టులో శర్మపై విమర్శలు గుప్పిస్తూ, రోహిత్ శర్మ లావుగా ఉన్నాడని బరువు తగ్గాలని ఇండియన్ క్రికెట్ లో ఇప్పటివరకు అత్యంత ఆకట్టుకోలేని కెప్టెన్ అని ఆమె కామెంట్ చేశారు. దీంతో ఆమె చేసిన కామెంట్స్ పై బీజేపీ నాయకులు మండిపడుతున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేసే మీకు కెప్టెన్సీ గురించి ఏం తెలుస్తుందంటూ బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి అన్నారు. బీజేపీ నేత షెహజాద్ పూనవాలా స్పందిస్తూ, "రాహుల్ గాంధీ కెప్టెన్సీలో ఢిల్లీ ఎన్నికల్లో 3సార్లు డకౌట్ అయినవారు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి మాట్లాడటం సిగ్గుచేటు " అని అన్నారు. దీంతో తాను చేసిన కామెంట్స్ కు తీవ్ర విమర్శలు రావడంతో షామా మొహమ్మద్ వాటిని తిప్పికొట్టడానికి ప్రయత్నించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ తనకు ఉందంటూ చెప్పుకొచ్చారు. రోహిత్ ఫిట్‌నెస్ గురించి తాను సాధారణ ట్వీట్ మాత్రమే చేశానని.. ఇది బాడీ షేమింగ్ కాదన్నారు. ఒక క్రీడాకారుడు ఫిట్‌గా ఉండాలని తాను ఎప్పుడూ కోరుకుంటానని తెలిపారు. రోహిత్ కొంచెం బరువుగా ఉన్నాడని భావించాను, కాబట్టి నేను దాని గురించి ట్వీట్ చేసానని తెలిపారు. అలా చెప్పడంలో తప్పు ఏమిటి అని ఆమె ప్రశ్నించారు.

# స్పోర్ట్స్

## సెమీస్ లో టీమిండియా ఫేవరెట్ గా బరిలోకి దిగుతుంది

**ఒకే వేదికపై మ్యాచ్‌లు ఆడటం చాలా ప్లస్ పాయింట్**
**దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయం**



దుబాయ్ లో మంగళవారం జరిగే సెమీస్ లో టీమిండియా ఫేవరెట్ గా బరిలోకి దిగుతుందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే ఈ వేదికపై మూడు మ్యాచ్ లు ఆడిన టీమిండియాకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉందని చెప్పుకొచ్చాడు. భద్రతా కారణాల వల్ల టీమిండియా.. మెగా టోర్నీలో హైబ్రీడ్ మోడల్లో ఆడుతోంది. దుబాయ్ లోనే మూడు లీగ్ మ్యాచ్ లు ఆడిన భారత్.. ఆసీస్ తో సెమీస్ కు కూడా అక్కడే ఆడనుంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ మ్యాచ్ ను కూడా దుబాయ్ లోనే ఆడుతుంది. ఈ నేపథ్యంలో ఒకే వేదికపై మ్యాచ్ లు ఆడనుండటంతో టీమిండియాకు అది లాభదాయకంగా మారిందని గావస్కర్ చెప్పుకొచ్చాడు. మెగాటోర్నీలో భారత్ మాత్రమే మూడింటికి మూడు గెలిచి అజేయంగా నిలిచింది. ఈ క్రమంలో సెమీస్ లో అడుగుపెట్టి, ఆసీస్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక ఈ సెమీస్ కు మ్యాచ్ కు ముందు భారత్ కు గావస్కర్ ఒక సలహా ఇచ్చాడు. ఈ పిచ్ పై టాస్ గెలిస్తే ఛేజ్ చేయాలని టీమిండియాకు గావస్కర్ సూచించాడు. ప్రత్యర్థి జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు పెద్దగా లేరని, అలాగే వారి ప్రీమియర్ బౌలర్లు కూడా అందుబాటులో లేరని గుర్తు చేశాడు. కెప్టెన్ పాట్ కమిన్స్, జోష్ హేజిల్ వుడ్, మిషెల్ స్టార్క్ గాయాలతో మెగాటోర్నీకి దూరమయ్యారు. వీళ్ల స్థానంలో అంతగా అనుభవం లేని ముగ్గురు పేసర్లు ఆడుతున్నారు. ఆడం జంపా రూపంలో మాత్రమే వారికి ఒక స్పిన్నర్ అందుబాటులో ఉన్నాడు. దీంతో ముందుగా బౌలింగ్ చేసి ఛేజ్ చేస్తేనే భారత్ కు లాభిస్తుందని పేర్కొన్నాడు. ఇక న్యూజిలాండ్ తో మ్యాచ్ లో ఆడిన జట్టుతోనే సెమీస్ లో బరిలోకి దిగాలని సూచించాడు. టీమిండియాతో జరిగిన మ్యాచ్ లో 250 పరుగుల ఛేదన అసాధ్యమేమీ కాదని, భారత స్పిన్నర్లు రాణించి, జట్టుకు విజయాన్ని అందించారని గావస్కర్ గుర్తు చేశాడు. స్పిన్నర్లకు తొలుత మద్దతు లభించలేదని, రోలింగ్ చేశాక, లభించిన సపోర్టుతో స్పిన్నర్లు చెలరేగి పోయారని ప్రశంసించాడు.




## హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్

వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.

## ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే


పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.





## ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ హీరోతో నటించను

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.




## హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్

వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.

## నాలుగు పదుల వయస్సులో అందం తగ్గని ఖడ్గం హీరోయిన్

ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు.ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్ధన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492